క్లుప్తంగా

సద్దుల బతుకమ్మను సంబురంగా జరుపుకోవాలి



ఏర్పాట్లు పరిశీలిస్తున్న చైర్మన్ రాజేశ్వర్‌రావు

జమ్మికుంట: పట్టణంలోని ప్రభుత్వ కళాశాల మైదానంలో సద్దుల బతుకమ్మ ఏర్పాట్లను మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సద్దుల బతుకమ్మను సంబురంగా జరుపుకోవాలన్నారు. వైస్‌చైర్మన్ స్వప్నకోటి, కౌన్సిలర్లు రాము, భాస్కర్, రమేశ్, బోగం వెంకటేశ్, జిల్లెల తిరుపతిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సన్మానం

జమ్మికుంట: నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ కోసం పోటీపడుతున్న ఒడితెల ప్రణవ్‌బాబును ఆయన నివాసంలో పట్టణానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ డైరెక్టర్లు సుంకరి రమేశ్, ఎండీ సలీంలు శనివారం మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సన్మానించారు. మాజీ ఓబీసీ సెల్ ప్రధాన కార్యదర్శి యగ్గని శ్రీనివాస్, ఎర్రం సతీశ్‌రెడ్డి, యువజన నాయకులు పోతుల శ్రీనివాస్, చందాల శ్రీనివాస్, నరిగె సుమన్, నవనీత్ రెడ్డి, సుంకరి విశ్వంత్, నాయకులు పాల్గొన్నారు.

నియామకం



జమ్మికుంట: కాంగ్రెస్ పట్టణ వార్డులు, మండలంలోని గ్రామశాఖ అధ్యక్షులను పట్టణ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న, మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు ఆధ్వర్యంలో నియమించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో 30 వార్డుల అధ్యక్షులు, మండలంలోని 20 గ్రామశాఖల అధ్యక్షులను నియమించి నియామక పత్రాలు అందజేసినట్లు తెలిపారు. బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొలుగూరి సదానందం, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ



మాట్లాడుతున్న ఎంపీపీ

చిగురుమామిడి: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు బతుకమ్మ పండుగ ప్రతీకగా నిలుస్తుందని ఎంపీపీ కొత్త వినీత శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శనివారం ఆమె మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఏ ఇల్లు చూసినా పూలతో నిండిపోయిందని, అన్ని కుటుంబాల్లో సంతోషం కనిపిస్తోందన్నారు. మండలంలోని 17 గ్రామాల్లో ఆదివారం జరిగే సద్దుల బతుకమ్మను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కోరారు. ఇందుకు గ్రామాల్లోని సర్పంచులు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. నిమజ్జన సమయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీపీ కోరారు.

'విజయవంతం చేయండి'

చొప్పదండి: జిల్లాకేంద్రంలో తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నవంబర్ 4న నిర్వహించే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మండల శాఖ అధ్యక్షుడు బడుగు నరేశ్ కోరారు. మేరకు మండల కేంద్రంలో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. కల్లెపల్లి లక్ష్మణ్, వెంకటేశ్, గజ్జల లక్ష్మణ్, దినేశ్, రమేశ్, విష్ణు, గంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణకు సహకరించాలి



ఎస్సైని అభినందిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

చిగురుమామిడి: రానున్న అసెంబ్లీ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎస్సై రాజేశ్ పేర్కొన్నారు. శనివారం పోలీస్‌స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు ఎస్సైని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎస్సై పలు సూచనలు చేశారు. గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులకు సహకరించాలని, ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. బెల్ట్‌షాపుల్లో మద్యం విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఎస్సైని కలిసిన వారిలో బీఆర్ఎస్ నాయకులు అందె పర్శరాములు, ఆకుల మొగిలి, కుట్ల చంద్రయ్య ఉన్నారు.

ఎన్నికల నియమావళిపై అవగాహన

మండలంలోని ఇందుర్తిలో ఎస్సై రాజేశ్ గ్రామస్తులకు ఎన్నికల నియమావళిపై అవగాహన కల్పించారు. ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు.



గంగాధర: ఒద్యారంలో మండపంలో పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ



హుజూరాబాద్‌రూరల్ : దుర్గామాత వద్ద పూజలు చేసిన వొడితెల ప్రణవ్



గంగాధర : ఆచంపల్లిలో సరస్వతీ దేవి అవతారంలో దుర్గామాత



జమ్మికుంట : చండీహోమంలో పాల్గొన్న భక్తులు

దుర్గామాతకు ప్రత్యేక పూజలు

దేవీ శరన్నవరాత్రోత్సవాలను హుజూరాబాద్, మానకొండూర్, చొప్పదండి నియోజకవర్గాల్లో ఘనంగా నిర్వహిస్తున్నారు. మండపాల వద్ద అన్నదానాలు, కుంకుమార్చనలు, విశేష పూజలు చేపడుతున్నారు. శనివారం వివిధ రూపాల్లో అమ్మవారు దర్శనమిచ్చారు. ప్రజాప్రతినిధులు, నాయకులు దర్శించుకొని పూజలు చేశారు.

– హుజూరాబాద్ రూరల్/ జమ్మికుంట/గన్నేరువరం / గంగాధర :



గన్నేరువరం : ఖాసీంపేటలో అన్నదానంలో పాల్గొన్న భక్తులు

అన్నివర్గాల అభివృద్ధే లక్ష్యం



మాట్లాడుతున్న పాడి కౌశిక్‌రెడ్డి

• ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ పాడి కౌశిక్‌రెడ్డి

జమ్మికుంట: రాష్ట్రంలో అన్ని వర్గాల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని మడిపల్లిలో గౌడ కులస్తులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గౌడ్‌ల సంక్షేమంపై సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించారన్నారు. ఒక్కసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. అంతకుముందు గౌడసంఘం అధ్యక్షుడు కొండపాక రమేశ్ పుష్పగుచ్ఛం అందజేసి ఆయనను శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మాజీ మార్కెట్ చైర్మన్ పోల్నేని సత్యనారాయణ రావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు నేరెళ్ల శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ ముగల పరుశరాములు, ఉపసర్పంచ్ సత్యనారాయణ, గౌడ సంఘం నాయకులు ఒల్లాల చిరంజీవి, శ్రీనివాస్, కొమురయ్య, నాగేశ్వర్‌గౌడ్, మొగిలి, ఎల్లయ్య, సదానందం, రామకృష్ణ, సదానందం, పైడిపల్లి రాజు, మహిళలు, గౌడసంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

ఓటుతో ప్రతిపక్షాలకు బుద్ధిచెప్పాలి

హుజూరాబాద్‌రూరల్ : రాష్ట్రంలో జరిగిన అభివృద్ధిపై తప్పుడు ప్రచారాలు చేస్తూ మోసపూరిత వాగ్దానాలు చేస్తున్న ప్రతిపక్షాలకు బుద్ధి చెప్పాలని ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. మండలంలోని శాలపల్లి–ఇందిరాగనగర్, రంగాపూర్, రాంపూర్, రాజాపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ కార్యకర్తల సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుచేస్తామన్నారు. తనకు ఒక్క అవకాశమిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుంచుతానన్నారు. పార్టీ విజయం కోసం నాయకులు కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలన్నారు. సమావేశంలో మాజీ ఎస్సీ కార్పొరేషన్ శ్రీనివాస్, నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలి

మానకొండూర్: బీఆర్ఎస్ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషిచేయాలని సుడా చైర్మన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జీవీ రామకృష్ణరావు అన్నారు. మానకొండూర్ మండలంలోని వన్నారం, మానకొండూర్ గ్రామాలకు చెందిన పలువురు బీఆర్ఎస్‌లో చేరగా వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రజా, రైతు సంక్షేమం కోసం పాటు పడుతుందని, ప్రభుత్వ పథకాలతో ప్రతి కుటుంబం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ తాళ్లపల్లి శేఖర్‌గౌడ్, సర్పంచ్ పాలాడి కవిత వంశీధర్ రావు, సీనియర్ నాయకులు పాలాడి రామారావు, తాళ్లపల్లి సంపత్, బాకారపు రాములు, ఎంపీటీసీ ఆకుల నర్సింగరావు. బుద్దుల తిరుపతి, రాములు, మహేశ్ మద్దెల లక్ష్మయ్య, బా కారపు తిరుపతి, ప్రభాకర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న జీవీ రామకృష్ణరావు

పోలీసు అమరుల సేవలు మరువలేనివి



నివాళి అర్పిస్తున్న పోలీసులు



గంగాధర మండలకేంద్రంలో..

• కరీంనగర్ రూరల్ ఏసీపీ కరుణాకర్ రావు

మానకొండూర్: పోలీసు అమరుల సేవలు మరువలేనివని కరీంనగర్ రూరల్ ఏసీపీ కరుణాకర్ రావు అన్నారు. పోలీసు అమరవీరుల దినోత్సవం సందర్భంగా శనివారం మండలకేంద్రంలోని ఎస్సై స్వర్గీయ ఉండింటి సంజీవ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడారు. విధి నిర్వహణలో పోలీసులు ఎన్నో ఇబ్బందులు, ఆటుపోట్లు ఎదుర్కొవాల్సి ఉంటుందన్నారు. అనంతరం అమరుడైన సంజీవ్ కుటుంబ సభ్యులను సన్మానించారు. కార్యక్రమంలో సీఐ రాజ్‌కుమార్, ఎస్సై శ్రీకాంత్, పోలీసు సిబ్బంది, సంజీవ్ కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

గంగాధరలో..

గంగాధర: విధి నిర్వహణలో అమరులైన పోలీసుల త్యాగాలు మరువలేనివని చొప్పదండి సీఐ రవీందర్ పేర్కొన్నారు. మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో అమరవీరుల దినోత్సవం నిర్వహించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన గంగాధర గ్రామానికి చెందిన గుజ్జేటి మహేశ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. అనంతరం మహేశ్ కుటుంబ సభ్యులను సన్మానించి నూతన వస్త్రాలు అందించారు. కార్యక్రమంలో ఎస్సై పుల్ల అభిలాష్, చొప్పదండి ఎస్సై ఉపేంద్రాచారి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

'పల్లెపల్లెకూ బీజేపీ'

రామడుగు: మండలంలోని దేశరాజ్‌పల్లి గ్రామంలో శనివారం పల్లెపల్లెకూ బీజేపీ కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే బొడిగె శోభ ఇంటింటా తిరుగుతూ బీజేపీ అమలుచేసిన పథకాల గురించి వివరించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ప్రభాకర్‌యాదవ్, అసెంబ్లీ కన్వీనర్ శ్రవణ్‌కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు రామకృష్ణ, నాయకులు ఆనంద్, తిరుపతి, రాజు, రమేశ్, ఐ ల య్య, కుమార్, రవి, సునీల్, పలువురు పాల్గొన్నారు.

వృత్తివిద్య శిక్షణకు హాజరు



ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద విద్యార్థినులు

రామడుగు: మండలంలోని మోడల్ స్కూల్‌లో ఇంటర్మీడియట్ ఒకేషనల్ కోర్సు చదివే విద్యార్థులు వృత్తి విద్య నైపుణ్య శిక్షణ కోసం రామడుగు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లినట్లు ప్రిన్సిపాల్ వనజ, ఒకేషనల్ హెల్త్ కేర్ టీచర్ రఘు తెలిపారు. విద్యార్థులకు పీహెచ్‌సీలో పదిరోజుల శిక్షణ ఉంటుందని తెలిపారు.

ఎన్నికల నియమావళి పాటించాలి

జమ్మికుంట: మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల కోడ్ అమలులో ఉందని, ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. పట్టణంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున మున్సిపల్ పరిధిలో సద్దుల బతుకమ్మ, దసరా పండుగల సందర్భంగా ఎలాంటి ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేయరాదని, రాజకీయ నేతలు, ప్రజా ప్రతినిధులు ఎన్నికల నియమావళి పాటించాలని, లేకపోతే చర్యలు తీసుకుంటామన్నారు.

రాంలీలాకు ఏర్పాట్లు

చొప్పదండి: పట్టణంలోని క్రీడా మైదానంలో నిర్వహించే రాంలీలా కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు నిర్వాహకులు ఏర్పాట్లను ముమ్మురం చేశారు. ఈనెల 23న విజయదశమి సందర్భంగా క్రీడా మైదానంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. అనంతరం రావణ వధ కార్యక్రమానికి ఏర్పాట్లు చేశారు. రాంలీలా కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని హిందూ ఉత్సవ సమితి, విశ్వహిందూ పరిషత్ నాయకులు కోరారు. కార్యక్రమంలో పడకంటి కృష్ణ, కటుకం మహేశ్, చేపూరి సత్యనారాయణ, మొలుమూరి రమేశ్, ఎన్నం మునిందర్, దండె లింగయ్య, బత్తిని ప్రశాంత్, రొడ్డవేని రాజు, గుర్రం సమర్, తదితరులు పాల్గొన్నారు.

16 మంది బైండోవర్

జమ్మికుంట: మున్సిపల్ పరిధిలోని అబాది జమ్మికుంట మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన 16 మందిపై కేసు నమోదు చేసి తహసీల్దార్ రజని ఎదుట శుక్రవారం బైండోవర్ చేసినట్లు పట్టణ సీఐ బొర్పటి రమేశ్ తెలిపారు. రానున్న ఎన్నికల నిర్వహణలో భాగంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తుగా మున్సిపల్ పరిధి, మండలంలోని బెల్టుషాపుల నిర్వాహకులను బైండోవర్ చేసినట్లు సీఐ తెలిపారు.

కుమ్మరి సంఘం కమిటీ ఎన్నిక

చొప్పదండి: కుమ్మర సంఘం మండల శాఖ అధ్యక్షుడిగా భూపాలపట్నం గ్రామానికి చెందిన కెల్లేటి లచ్చయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా తాళ్లపల్లి లచ్చయ్య, తాళ్లపల్లి హన్మంతు, బద్దెనపల్లి మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా తాళ్లపల్లి కరుణాకర్, కార్యదర్శులుగా సిరికొండ బాలకృష్ణ, ఎలగందుల రమేశ్, పారండ్ల మల్లయ్య, విలాసాగరం శ్రీనివాస్, ఎలగందుల భూమయ్య, కొమురయ్య, మల్లేశం, కోశాధికారిగా సిరికొండ రాజు, సహాయ కార్యదర్శులుగా తాళ్లపల్లి కనుకయ్య, యోన్, కుమార్, తాళ్ళపల్లి శ్రీనివా స్ ఎన్నికయ్యారు.

గీత కార్మికుడికి గాయాలు

ఈతచెట్టుపై నుంచి పడి మండలంలోని భూపాలపట్నంకు చెందిన గీత కార్మికుడు మునిగాల రాజమౌళికి గాయాలయ్యాయి. రాజమౌళి కల్లు గీసేందుకు వెళ్లగా చెట్టుపై నుంచి కిందపడటంతో గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం కరీంనగర్‌లోని ఓ ఆసుపత్రికి తరలించినట్లు గ్రామస్తులు తెలిపారు.

పేదల సంక్షేమానికి కృషి

• మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్

గన్నేరువరం: మండలంలోని జంగపల్లి గ్రామానికి చెందిన మహిళలు, కార్యకర్తలు శనివారం మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సమక్షంలో పార్టీ కార్యాలయంలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలు, మహిళల కోసం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మాడుగుల రవీందర్‌రెడ్డి, నాయకులు అటికం శ్రీనివాస్, హన్మండ్ల మల్లేశం, తాడూరి వెంకటరమణారెడ్డి, హన్మండ్ల శ్రీనివాస్, హన్మండ్ల రాజేశం, గ్రామస్తులు పాల్గొన్నారు.



కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే

భోజనం చేసి. ఓట్లు అభ్యర్థించి..

రామడుగు: ఎన్నికల ప్రచారంలో భాగంగా చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మండలంలోని వన్నారం గ్రామానికి శుక్రవారం రాగా గ్రామానికి చెందిన జాడి మమత తన ఇంటికి వచ్చి భోజనం చేయాలని కోరింది. ఈ మేరకు శనివారం ఎమ్మెల్యే రవిశంకర్ ఆమె ఇంటికి వెళ్లి భోజనం చేశారు. అనంతరం ఎమ్మెల్యే పలువురు యువ ఓటర్లను కలిసి ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు తవుటు మురళి, మార్కొండ కిష్టారెడ్డి, రైతు బంధు మండల కోర్డినేటర్ జూపాక కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.



మమత ఇంట్లో భోజనం చేస్తున్న ఎమ్మెల్యే రవిశంకర్

బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం

• మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకుడు ఆరెపల్లి మోహన్



మాట్లాడుతున్న ఆరెపల్లి మోహన్

తిమ్మాపూర్: బీఆర్ఎస్ పాలనలో పదేళ్లుగా నియోజకవర్గ అభివృద్ధి కుంటుపడిందని మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకుడు ఆరెపల్లి మోహన్ ఆరోపించారు మండలంలోని పారండ్ల, మన్నెంపల్లి, మల్లాపూర్, పోలంపల్లి, మొగిలిపాలెంతో పాటు పలు గ్రామాల్లో శనివారం పర్యటించారు. పార్టీ ముఖ్య నాయకులతో, బీజేపీ కార్యకర్తలతో ఆరెపల్లి సమావేశమయ్యారు. అనంతరం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మండలంలోని నేదునూర్‌లో పవర్ ప్రాజెక్టు కోసం వివిధ వర్గాల ప్రజలనుంచి సేకరించిన సుమారు 500 ఎకరాల భూములు, సంబంధిత ప్రాజెక్టు గురించి , రామకృష్ణకాలనీలో నిరుపేద రైతుల నుంచి సేకరించిన భూములను వ్యాపారపరంగా వినియోగించవద్దని అసెంబ్లీలో ఎమ్మెల్యే రసమయి మాట్లాడారా అని ప్రశ్నించారు. రామకృష్ణకాలనీలో అంగారిక టౌన్షిప్ పేరిట సుమారు వంద ఎకరాల భూములను ఎక్కువ ధరకు అమ్మగా వచ్చిన లాభాలను భూ యజమానులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గృహలక్ష్మి,, దళిత బంధు, బీసీబంధు లాంటి ప్రభుత్వ పథకాలకు సంబంధించిన ప్రొసీడింగ్స్ ఇంకా లబ్ధిదారులకు ఇవ్వలేదన్నారు. బీజేపీ తరపున తాను ఎమ్మెల్యే అభ్యర్థిగా ఉంటానన్న విషయాన్ని ప్రజలకు తెలపగా పూర్తిస్థాయిలో మద్దతుగా ఉంటామని తెలిపారన్నారు. బీజేపీ రాష్ట్ర నాయకుడు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, మండల అధ్యక్షుడు సుగుర్తి జగదీశ్వరాచారి, మాజీ జెడ్పీటీసీ ఎడ్ల జోగిరెడ్డి, మాజీ ఎంపీటీసీ కొమురయ్య, కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి వేల్పుల రవీందర్ యాదవ్, సీనియర్ నాయకులు చింతం శ్రీనివాస్, మండల ఉపాధ్యక్షుడు తిరుపతి, బీజేవైఎం అధ్యక్షులు అరుణ్, రాజు, తదితరులు పాల్గొన్నారు.

చెట్ల నరికివేతపై రైతుల ఆగ్రహం

చొప్పదండి: పట్టణంలోని బ్రాహ్మణకుంట కట్టపై చెట్ల తొలగింపుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కట్టకు సంబంధించిన చెట్లను శనివారం ట్రాక్టర్ మిషన్ సాయంతో నరికివేశారని రైతులు వాపోతున్నారు. రెవెన్యూ అధికారులకు సంబంధం లేకుండానే కట్టపై చెట్లను కొట్టివేస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. బతుకమ్మ పండుగ నేపథ్యంలో చెట్ల కొమ్మలు తొలగించేందుకు మౌఖిక అనుమతి తీసుకొని కొందరు చెట్లను అమ్ముకున్నారని, దీంతో కట్టను ఆనుకొని ఉన్న చెట్లను కొట్టివేశారన్నారు. శనివారం ఓ ప్రజాప్రతినిధి దగ్గరుండి చెట్లను కొట్టి వేయించడంపై ప్రశ్నించిన రైతులపై కేసులు పెడుతామని భయపెడుతున్నారన్నారు. అధికారులు స్పందించి కుంటకట్ట చెట్లను కొట్టి వేయడంపై దృష్టిసారించాలని రైతులు కోరుతున్నారు.

సద్దుల బతుకమ్మకు సిద్ధం



చెల్పూర్‌లో ఏర్పాటు చేసిన బతుకమ్మ ఘాట్

• మండలంలో 19 గ్రామాల్లో వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

హుజూరాబాద్‌రూరల్ : తొమ్మిది రోజులపాటు బతుకమ్మ వేడుకలు సంబురంగా జరగగా ఆదివారం సద్దుల బతుకమ్మ వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించనున్నారు. ఆయా గ్రామాల్లో పాలకవర్గం, అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. నిమజ్జనం చేసేందుకు ప్రాంతాలను గుర్తించడంతో పాటు మహిళలు బతుకమ్మ ఆడేందుకు అనువుగా ఉన్న ప్రాంతాలను ట్రాక్టర్‌తో చదును చేశారు.

ప్రత్యేక చర్యలు

బతుకమ్మ వేడుకల్లో మహిళలకు ఇబ్బందులు లేకుండా నిమజ్జన ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా మండలంలోని 19 గ్రామ పంచాయతీల్లో పాలకవర్గం, అధికారులు ఏర్పాట్లు చేస్తుండగా, మేజర్ గ్రామపంచాయతీ అయిన చెల్పూర్‌లో సద్దుల బతుకమ్మను ఘనంగా నిర్వహించేందుకు గ్రామపంచాయతీ పాలకవర్గం రూ.లక్షతో ఐదు చోట్ల బతుకమ్మ ఆడే ప్రాంతాల్లో ఏర్పాట్లు చేసింది. మహిళలు, యువతులు, చిన్నారులు పెద్ద ఎత్తున పాల్గొననుండటంతో విద్యుద్దీకరణ, పారిశుధ్యం, రహదారులను చదును చేయడం, గుంతల రోడ్లను పూడ్చటంతో పాటు నిమజ్జన ప్రాంతాల్లో చెత్తాచెదారం, పిచ్చి మొక్కలు తొలగించారు.

నిమజ్జనానికి ప్రత్యేక ఏర్పాట్లు



మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ అయిన చెల్పూర్‌లో ఐదు చోట్ల బతుకమ్మ ఆడేందుకు ఏర్పాట్లు చేశాం. గ్రామ పంచాయతీ నిధుల కింద రూ.లక్షతో బతుకమ్మ ఆడే ప్రాంతాల వద్ద డీజేలు, విద్యుత్‌దీపాలను ఏర్పాటు చేశాం. నిమజ్జన ప్రాంతం వద్ద బతుకమ్మ ఘాట్ నిర్మించాం. పండుగను ప్రశాంత వాతావరణలో జరుపుకోవాలి.

– నేరేళ్ల మహేందర్‌గౌడ్, సర్పంచ్, చెల్పూర్